క్లుప్తంగా

డబుల్ ఇళ్లు పంపిణీ చేయాలి



కామారెడ్డి రూరల్ : మండలంలోని నర్సన్నపల్లి గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేయాలని సోమవారం లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు. గ్రామంలో ఇళ్లు లేని నిరుపేదల కోసం ఐదేళ్ల క్రితం 50 ఇళ్లను ఎన్‌హెచ్ 44 పక్కన నిర్మించారని వాటిని పేదలకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఇళ్ల వద్దే ఆందోళన చేపట్టారు. తహసీల్దార్ జనార్దన్ సంఘటనాస్థలానికి చేరుకుని మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రారంభిస్తారని సంయమనం పాటించాలని ఆయన కోరారు. కొందరు లబ్ధిదారులు ఇళ్లను శుభ్రం చేసుకుని అందులోనే ఉన్నారు.

మొక్కలను సంరక్షించాలి



బాన్సువాడ రూరల్ : జూన్‌లో హరితహారం కార్యక్రమానికి గాను పెంచుతున్న మొక్కలను కాపాడాలని బాన్సువాడ ఎంపీపీ నీరజ వెంకట్రాంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం హన్మాజీపేట్‌లో నర్సరీని పరిశీలించారు. నాయకులు వెంకట్రాంరెడ్డి, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి రాజేష్ తదితరులు ఉన్నారు.

వైద్య సేవలను వినియోగించుకోవాలి



బాన్సువాడ రూరల్ : పీహెచ్‌సీ ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని బాన్సువాడ ఎంపీపీ నీరజా వెంకట్రాంరెడ్డి అన్నారు. సోమవారం ఆమె హన్మాజీపేట్ పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ విజయ మహాలక్ష్మితో కలిసి యూనాని డిస్పెన్సరీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణరెడ్డి, పంచాయితీ కార్యదర్శి రాజేష్, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, యూనాని వైద్యాధికారి నిదా తదితరులు పాల్గొన్నారు.

కొలతల ప్రకారం ఉపాధి పనులు చేయాలి



రామారెడ్డి(ఎల్లారెడ్డి) : ఉపాధిహామీ పనులను నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేయాలని రామారెడ్డి ఎంపీడీవో సవిత సూచించారు. సోమవారం మండలంలోని మద్దిగుంటలో ఉపాధి హామీ వర్క్‌సైట్‌ని ఎంపీడీవో సవిత ఏపీవో ధర్మారెడ్డితో కలిసి పరిశీలించారు. అన్నారంలోని నర్సరీని కూడా పరిశీలించారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ



దోమకొండ : దోమకొండలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం పదో తరగతి చదువుతున్న 79 మంది విద్యార్థినులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా వైస్ చైర్మన్ అంకన్నగారి నాగరాజ్ గౌడ్ చేతుల మీదుగా పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ డివిజన్ ఎంసీ మెంబర్ కంది వినోద్ కుమార్ సహకారంతో పరీక్షా ప్యాడ్‌లను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివరాములు, డివిజన్ వైస్ చైర్మన్ పున్న లక్ష్మణ్, వైస్ ప్రిన్సిపాల్ సర్ణలత, డివిజన్ ఎంసీ మెంబర్ వినోద్ కుమార్ తదితరులున్నారు.

ఇంటింటా పీఎం సమ్మాన్ నిధి సర్వే



నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్‌నగర్ మండలంలోని తుంకిపల్లి, తుర్కపల్లి గ్రామాల్లోని పట్టాదారు, పాసు బుక్కులు కల్గిన రైతుల ఇళ్ల వద్దకు క్లస్టర్ ఎఈవో మదుసూదన్ వెళ్లి ఈకేవైసీ చేయించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధికి అర్హులైన రైతులకు ఇళ్లకు వెళ్లి ఈకేవైసీ చేయిస్తున్నామని ఎఈవో తెలిపారు.

చలివేంద్రం ఏర్పాటు

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని బొమ్మన్‌దేవ్‌పల్లి క్రాస్ రోడ్డు వద్ద బొమ్మన్‌దేవ్‌పల్లి గ్రామ యువకులు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, శ్రీకాంత్, ప్రవీణ్, సాయిలు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



దేవునిపల్లిలో శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



కృష్ణాజీవాడిలో..



రామేశ్వర్‌పల్లిలో..

ఘనంగా శివాజీ జయంతి

జిల్లావ్యాప్తంగా ఛత్రపతి శివాజీ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులు అర్పించారు. బీజేపీ, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీలు తీశారు.

– సాక్షి, నెట్‌వర్క్



రామారెడ్డి (ఎల్లారెడ్డి) : మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన చిన్నారులు శివాజీ విగ్రహానికి నిత్యపూజలు చేస్తున్నారు. చెన్నంశెట్టి రిత్విక్ నందన్ సోదరులు శివాజీ జయంతి సందర్భంగా సోమవారం పూజలు చేశారు. తండ్రి రాము మాట్లాడుతూ శివాజీ గొప్పదనాన్ని చిన్నప్పటి నుంచి వారికి చెప్తున్నానన్నారు.



జిల్లా కేంద్రంలో శివాజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు



భిక్కనూరులో..



మాచారెడ్డిలో..



అర్బన్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



బాన్సువాడలో ర్యాలీ



భిక్కనూరులో శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న మాజీ సర్పంచ్ తున్కివేణు



పెద్దకొడప్‌గల్‌లో..



లింగంపేట బీసీ హాస్టల్ ఎదుట..



ఎల్లారెడ్డిలో బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ర్యాలీ



నస్రుల్లాబాద్‌లో..



రామారెడ్డిలో..



దోమకొండలో..



ఎల్లారెడ్డిలో..



నిజాంసాగర్ గాలీపూర్‌లో..



లింగంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు



తాడ్వాయి మండల కేంద్రంలో..



పట్టణంలో భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో..



బొమ్మన్‌దేవ్‌పల్లిలో యువకుల రక్తదానం



బిచ్కుందలో..



నిజాంసాగర్ మండలం మాగి గ్రామంలో..



రాజంపేటలోని ఆరెపల్లిలో..

స.హ.చట్టంపై అవగాహన ఉండాలి

రామారెడ్డి(ఎల్లారెడ్డి) : సమాచార హక్కు చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని స.హచట్టం రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ సలీం అన్నారు. సోమవారం కామారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీగా రామారెడ్డి మండలం ఉప్పల్‌వాయికి చెందిన సంకి రతన్ కుమార్ నియమించారు. సోమవారం నియామకపత్రం అందజేశారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



లింగంపేట(ఎల్లారెడ్డి) : స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు ప్రతిఒక్కరూ లక్షాధికారులు కావాలనే ఉద్దేశంతో రుణాలిస్తున్నట్లు డీపీఎం రేమశ్‌బాబు వెల్లడించారు. సోమవారం ఆయన లింగంపేట మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీవోఏలు, సీసీలకు రెండు రోజుల పాటు అవగాహన కల్పించడానికి లక్పతి దీదీ కార్యక్రమంలో భాగంగా శిక్షణ ఇచ్చారు. ఏపీఎంలు జగదీష్‌కుమార్, శ్రీనివాస్, నాగిరెడ్డిపేట, లింగంపేట మండలాల వీవోఏలు, సీసీలు, ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

నాటక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ



కామారెడ్డి అర్బన్ : ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఎల్టా) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వశిష్ఠ డిగ్రీ కళాశాలలో ఎంపిక చేసిన ఉత్తమ నాటికలను ప్రదర్శించారు. ఉమ్మడి జిల్లా పోటీల్లో అడ్లూర్, ఎల్లారెడ్డి ఆదర్శ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. విజేతలకు సెక్టోరియల్ అధికారి శ్రీపతి, సంగయ్యలు బహుమతులు అందజేశారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో గెలుపొందిన వారికి ఈనెల 26న వరంగల్‌లో రాష్ట్రస్థాయి ప్రదర్శనలుంటాయని ఎల్టా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అనిల్‌కుమార్, శ్రీనివాస్‌యాదవ్‌లు తెలిపారు.

భూసార పరీక్షలు నిర్వహించాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : రైతులు తమ పంట భూమిలో ఉన్న మట్టిని భూసార పరీక్షలు చేయించాలని ఏఈవో రాకేశ్ అన్నారు. తాడ్వాయి మండలంలోని ఎర్రాపహాడ్‌లో సోమవారం మట్టి నమూనా తీసే విధానంపై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థినిలు విశ్వజ, శ్వేత, ప్రీతి, శ్రీవిద్య, నేహా, పవిత్ర, కావ్య, రైతులు పాల్గొన్నారు.

రవాణా శాఖాధికారికి సన్మానం



రవాణా శాఖాధికారిని సన్మానిస్తున్న ప్రతినిధులు

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి జిల్లా రవాణా శాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌రెడ్డిని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు సోమవారం కలిసి ఘనంగా సన్మానించారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దేవేందర్, కార్యదర్శి సాయిరెడ్డి, ప్రతినిధులు సుంకరి భూమయ్య తదితరులున్నారు.



కమిషనర్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కమిషనర్‌ను సన్మానించిన కాంగ్రెస్ కౌన్సిలర్లు

కామారెడ్డి టౌన్ : కామారెడ్డి మున్సిపల్‌కు నూతన కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కే సుజాతను కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు సోమవారం సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉర్దొండ వనిత, చాట్ల రాజేశ్వర్, రవీందర్, రమేష్, రాజు, అంజాద్, శంకర్‌రావు, రవి తదితరులున్నారు.

సీఐటీయూలో పలువురి చేరిక

కామారెడ్డి టౌన్ : మున్సిపల్ విధులు నిర్వహిస్తున్న నీటి, వీధిదీపాలు, పార్క్ తదితర విభాగాల కార్మికులు సీఐటీయూ, మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్‌లో సోమవారం చేరారు. జిల్లా కేంద్రంలని వాటర్స్ వర్క్స్ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యాదర్శి పాలడుగు సుధాకర్ మాట్లాడారు. సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేకర్, యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజనర్సు తదితరులున్నారు.



సమాచారం..

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు చేతుల మీదుగా మంగళవారం కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు రెవెన్యూ సిబ్బంది సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 8 గంటలకు కార్యక్రమం ఉంటుందన్నారు.

గాంధారిలో..

గాంధారి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు స్థానిక రైతు వేదికలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ చెక్కులు అందజేస్తారని కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ ఉంటుందని డీటీ రవి తెలిపారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన మాజీ సర్పంచ్



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : సదాశివనగర్ మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఎమ్మెల్సీ కవితను మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

ఫ్లెక్సీలు తొలగించాలి

బాన్సువాడ : బాన్సువాడ బస్టాండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ అలీం, చైర్మన్ జంగం గంగాధర్‌కు అంబేడ్కర్ సంఘం సభ్యులు ఫిర్యాదు చేశారు. పట్టణ సీఐ కృష్ణకు కూడా ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం సభ్యులు మల్లూరి సాయిలు, దొన్కంటి వెంకటేష్, సభ్యులు జగన్, కౌన్సిలర్లు హకీం, మోతిలాల్ తదితరులు ఉన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

ఆధ్యాత్మికం

హనుమాన్ భజన మండలి కార్యవర్గం ఎన్నిక

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని పద్మాజివాడి గ్రామంలో సోమవారం హనుమాన్ భజన మండలి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తీగల నాగాగౌడ్, ఉపాధ్యక్షుడిగా చౌకి సుధాకర్, కోశాధికారిగా నల్లవెల్లి రాజిరెడ్డి, కార్యదర్శిగా బత్తిని తిరుపతి, బెస్త సాయిలు, సలహాదారులుగా గంగారెడ్డి, బాబు, మ్యాదరి శంకర్, నారాయణ, నర్సయ్య తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

హనుమాన్ ఆలయానికి విరాళాల అందజేత

పిట్లం(జుక్కల్): మండలంలోని పోతురెడ్డిపల్లి హనుమాన్ ఆలయానికి భూదానం కోసం సోమవారం భక్తులు నగదు విరాళాలను అందజేశారు. పిట్లంకు చెందిన నీల కంటి స్నేహలతశ్రీనివాస్ రూ. 16 వేలు, సాయిలు, ఏకబోయిన సాయిలు, పెంటయ్య, అవుసుల రాజు తదితరులు విరాళాలు అందించారు.

హిందూ సనాతన ధర్మాన్ని రక్షించాలి

బాన్సువాడ : హిందూ సనాతన ధర్మాన్ని అందరూ కలిసికట్టుగా రక్షించుకోవాలని గుడిమేట్ పీఠాధిపతి శ్రీ సద్గురు మహాదేవ్ స్వామి అన్నారు. సోమవారం బీర్కూర్ మండలంలోని బరంగెడ్గిలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటునకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మాన్ని నాశనం చేసేందుకు విదేశీ సంప్రదాయాన్ని హిందూ మతస్తులపై రుద్దె కుట్ర జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, శివాజీ సేవ యూత్ సభ్యులు ఉన్నారు.

సంక్షిప్తం

బాధిత కుటుంబానికి పరామర్శ

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని కృష్ణాజీవాడిలో సోమవారం అధికారులు, గ్రామ పెద్దలు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామానికి చెందిన జంగం రేణుక ఇల్లు విద్యుత్‌షాక్‌తో కాలిపోగా వస్తువులన్నీ తగలబడ్డాయి. దీంతో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశాల మేరకు ఆర్‌ఐ లక్ష్మణ్, చంద్రకళ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ. 8 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు గుర్తించారు.

వదల్‌పర్తిలో కంటి వైద్యశిబిరం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : జిల్లా అంధత్వ నివారణసంస్థ ఆధ్వర్యంలో నాగిరెడ్డిపేట మండలంలోని వదల్‌పర్తిలో సోమవారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. నేత్ర వైద్య సహాయ అధికారి హరికిషన్‌రావు వైద్యశిబిరంలో భాగంగా గ్రామానికి చెందిన 61మందికి కంటిపరీక్షలు నిర్వహించారు. జీపీ కార్యదర్శి అజీమొద్దీన్, ఎంఎల్‌హెచ్‌పీ దేవదాస్, హెల్త్‌సూపర్‌వైజర్ సునంద, ఏఎస్‌ఎం సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులకు నిధులు



ఎల్లారెడ్డి : మండలంలోని 31 గ్రామ పంచాయతీలలో గతేడాదికి సంబంధించి రూ. 2 కోట్ల 59 లక్షల 73 వేల 55 ను ఉపాధి కూలీలకు అందించామని అడిషనల్ డీఆర్‌డీవో వామన్‌రావు అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. మండలంలో 2022–2023కు గాను సంబంధించి నిర్వహించిన పనుల్లో కూలీల వివరాలు మస్టర్లలో లేకపోవడం, ఆన్‌లైన్‌లో ఉండడంపై అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి దత్తాత్రి, జెడ్పీటీసీ ఉషాగౌడ్, ఎంపీడీవో లక్ష్మీ, ఎంపీవో ప్రకాష్, ఏపీవో వినోద్ తదితరులున్నారు.

వాహనాల తనిఖీ

బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రంలోని కందర్‌పల్లి రోడ్డు, గోపన్‌పల్లి చౌరస్తాలో సోమవారం ఎస్సై మోహన్‌రెడ్డి వాహనాలు తనిఖీ చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ వాహనదారులకు ఉండాలన్నారు.

బల్దియా వైస్ చైర్‌పర్సన్‌కు సన్మానం

కామారెడ్డి టౌన్ : మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇందుప్రియను నూతన మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు చేపట్టిన కే సుజాత సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. పట్టణ సమస్యలపై చర్చించారు.